క్లుప్తంగా

నూతన వధూవరులకు మంత్రి ఆశీర్వాదం


వధూవరులతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల: నూతన వధూవరులను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. బుధవారం రాత్రి రొంపిచెర్లలోని నాగిరెడ్డి కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ నా యకుడు వెంకటరమణారెడ్డి కుమారుడు యశ్వంత్‌రెడ్డి వివాహం జరిగింది. ఈ వేడుకలకు మంత్రి హాజరై, నూతన వధూవరులు యశ్వంత్ రెడ్డి, తేజోరాణి జీవితాంతం సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీంఖాన్, కోటా వెంకటరమణ, విజయశేఖర్, రాజాసాబ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత


నగదు అందజేస్తున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: మృతుడు రాజశేఖర్ కుటుంబ సభ్యులకు మంజూరైన వైఎస్సార్ బీమా నగదు రూ.10 వేలను ఎంపీపీ యువరాజు గురువారం అందజేశారు. మండలంలోని చింతమాకులపల్లెకు చెందిన వార్డు సభ్యుడు రాజశేఖర్ ఇటీవల మరణించడంతో అతడి కుటుంబానికి వైఎస్సార్ బీమా మంజూరు అయ్యింది. ఈ కార్యక్రమంలో నాయకులు నరేంద్ర, రమణప్ప, వెంకటేష్, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం రేపు

పుంగనూరు: పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంఘం ప్రతినిధి మునస్వామి మొదలియార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ చెన్నైకు చెందిన శంకర్‌నేత్రాలయ సౌజన్యంతో విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభిస్తామన్నారు. కంటి జబ్బులున్న వారు పరీక్షలు చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని తెలిపారు.

విరూపాక్షి మారెమ్మకు పంచమి పూజలు


విశేషాలంకారంలో మారెమ్మ

పుంగనూరు: పట్టణంలోని విరూపాక్షి మారెమ్మ ఆలయంలో గురువారం అమ్మవారిని పసుపు, నిమ్మకాయలతో అలంకరించి, పంచమి పూజలు చేశారు. వేకువజాము నుంచి భక్తులు అధిక సంఖ్య లో హాజరై, చలిపిండి, చల్లముద్దతో దీపాలు వెలిగించి, పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

విద్యుత్ షాక్‌తో పాడిఆవు మృతి

గంగవరం: విద్యుత్ షాక్‌కు గురై పాడి ఆవు మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు.. కల్లుపల్లెకు వెంకటేశు తన పాడి ఆవును పశుగ్రాసం కోసం ఊరి చివరిగా పొలంలోకి తీసుకెళ్లాడు. పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ అమర్చిన దిమ్మె పక్కన మధ్యాహ్నం గడ్డి మేస్తున్న ఆవుకు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై మృతి చెందింది. సుమారు రూ. 70 వేలు విలువ చేసే పాడి ఆవు కరెంట్ షాక్‌తో మృతి చెందంపై యజమాని తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

వేడుకగా కుంభాభిషేకం

కుప్పంరూరల్: మండలంలోని పలవరిగానిమిట్టలో ఉన్న ముత్తుమారెమ్మ ఆలయ కుంభాభిషేక మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, కలశ ప్రతిష్ట, గోపుర ప్రతిష్ట చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం, ప్రసాదాల వితరణ చేశారు.

ఘనంగా వార్షికోత్సవం


కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు

చౌడేపల్లె: సచివాలయ భవనం నిర్మించి ఏడాది పూర్తి కావడంతో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, జెడ్పీటీసీ సభ్యుడు ఎన్. దామోదరరాజు ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామమూర్తి పాల్గొన్నారు.

చదివిన బడికి గుర్తుగా...


చిత్రపటాలను బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

పలమనేరు: మండలంలోని కొలమాసనపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002–03లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తాము విద్యాభ్యాసం చేసిన బడికి గుర్తుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ నాయకులు చిత్రపటాలను గురువారం అందజేశారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపింది.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


పలమనేరు: గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటేగౌడ


పెద్దపంజాణి: వెయ్యి అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ


గంగవరంలో..


పుంగనూరు కోర్టులో..


పుంగనూరు: జెండా ఆవిష్కరణలో ఎంపీపీ


పుంగనూరు: గాంధీకి నివాళులర్పిస్తున్న నేతలు


రామకుప్పంలో..


వి.కోటలో..


పెద్దపంజాణిలో..


సదుంలో..


రొంపిచెర్లలో..


గుడుపల్లెలో..

పలమనేరు: గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెంకటేగౌడ మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్రతో కలసి జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలు జరుపుకున్నారు. డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, సీఐ చంద్రశేఖర్, జడ్జి శ్రీనివాసులు, ఎంఈఓ లీలారాణి, ఎస్సీ హాస్టల్ వా ర్డెన్ సోమసుందర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, పట్టణ కన్వీనర్ జాఫర్, మున్సిపల్ వైస్ చైర్మన్ చాన్నాకమాల్ పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో న్యాయమూర్తులు వాసుదేవరావు, కార్తీక్, సింధు, మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, చైర్మన్ అలీమ్‌బాషా, రాష్ట్రజానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వరి, ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి, తహసీల్దార్ సీతారామన్, సీఐ గంగిరెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్‌పర్సన్ అమ్ము, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఫకృద్దీన్‌షరీఫ్, వైస్ చైర్మన్లు నాగేంద్ర, సీఆర్ లలిత, కౌన్సిలర్లు కొండవీటి కాంతమ్మ, పూల త్యాగరాజు, నటరాజ, కిజర్‌ఖాన్, రేష్మా, నరసింహులు, భారతి, యువకుమారి, జేపీ యాదవ్, కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ ఆరేళ్ల జయప్ప, పార్టీ కోకన్వీనర్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: మండలంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో ఎంపీపీ యువరాజు, జెడ్పీ చైర్మన్ ప్రత్యేక సలహాదారుడు ఎస్‌ఏ గౌస్, పార్టీ మండల కన్వీనర్ బాల గురునాథ్, కళాశాల చైర్మన్ అమరనాథ్ పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండలంలో ఉత్సవాల్లో ఎంపీపీ ఎస్. రెడ్డెప్ప, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్, తహసీల్దార్ హనుమంతు, ఎంఈఓ హేమలత, సింగిల్ విండో చైర్మన్ శంకరప్ప, పాల్గొన్నారు. మండల కేంద్రంలో విద్యార్థులు వెయ్యి అడుగుల జెండాతో ర్యాలీ చేశారు.

సోమలలో..

సోమల: మండలంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ ఈశ్వరయ్య, డీటీ ప్రకాష్ బాబు, సీఐ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ నాగరాజ, ఏఎంసీ చైర్‌పర్సన్ అరుణమ్మ, ప్రిన్సిపల్ గంగాధరంనాయుడు, ప్రజాప్రతినిధులు రాజేశ్వరి, నాగేశ్వరరావు, వీపీ రమణ, ఐలా సూరి, రా శెట్టి మధు, శ్రీరాములు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: మండలంలో రిపబ్లిక్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ఎల్లప్ప, ఎంపీడీఓ వరప్రసాద్, పాల్గొన్నారు. పాలమంద పాఠశాల్లో పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండలంలో గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, ఎంఈఓ హసన్‌సాహెబ్, ఎస్‌ఐ శ్రీనివాస్, వైద్యాధికారి రాజ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సరళ, కేజీబీవీ ప్రత్యేకాధికారి సుజాత, ట్రాన్స్‌కో ఏఈ రాంప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు ఇబ్రహీం ఖాన్, అరుణమ్మ, నాగిరెడ్డి, సుధారాణి, హేమలత, అన్సర్‌బాషా, సుష్మా, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, ఏపీఎం బ్రహ్మానందరెడ్డి, ఏఓ సుధారాణి, ఎంపీటీసీ సభ్యులు విజయశేఖర్, రమణమ్మ, సీరాజున్నీసా, లక్ష్మి పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: మండలంలో గణతంత్య్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, తహసీల్దార్ గుర్రప్ప, సబ్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భువనేశ్వరి పాల్గొన్నారు. అలాగే పీఈఎస్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఆస్పత్రి సూపరింటెండెంట్ చెన్న బసవ పట్టేల్, రాజు, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: గనతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, ఎస్‌ఐ వెంకట నరశింహులు, తహసీల్దార్ కుమారస్వామి పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, సర్పంచ్ చంద్రమ్మ, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: మండలంలో గణతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, తహసీల్దార్ మాధవరాజు, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, ఎంఈఓ కేశవరెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ శంకర్‌నారాయణ, ఈఓ చంద్రమౌళి, సీఐ మధుసూదనరెడ్డి, పీహెచ్‌సీ చైర్మన్ కళ్యాణ్, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు రుక్మిణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో..

కుప్పం: మండలంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ భరత్, ద్రవిడ వర్సిటీ వైస్ చాన్సలర్ తుమ్మల రామకృష్ణ పాల్గొన్నారు.


కుప్పంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్సీ భరత్


కుప్పం ద్రవిడలో..


సోమలలో..


బైరెడ్డిపల్లెలో..

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


టోర్నమెంట్ ట్రోఫీలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

శాంతిపురం: వైఎస్సార్ సీపీ దివంగత నాయకుడు డాక్టర్ కే చంద్రమౌళి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్సీ భరత్ గురువారం ప్రారంభించారు. శాంతిపురంలోని టేలర్ స్కూల్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, తొలి ఓవర్ బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి, నైపుణ్యం పెంచుకుంటే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని చెప్పారు. తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన చౌడంపల్లె–బి జట్టుపై శాంతిపురం శివాలయం వీధి జట్టు విజయం సాధించింది. టోర్నమెంట్ విజేతలకు రూ.75 వేలు, రూ.50 వేలు, రూ.30 వేల నగదు బహుమతులతోపాటు ట్రోఫీని అందజేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్న జట్లు రెండు రోజుల్లోపు 9177235360 నంబర్‌లో సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, నాయకులు కోదండరెడ్డి, చంగప్ప, కృష్ణమూర్తి, సుబ్బరాజులు, విజయకుమార్, గంగాధరం, అశ్వత్ బాబు పాల్గొన్నారు.

వైభవంగా బాబా మందిర మహాకుంభాభిషేకం


బాబా మందిరంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: మండల కేంద్రంలోని షిరిడీ సాయి బాబా మందిరం మహా కుంభాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయినాథుని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, అభిషేకాలు, పూజలు, అష్టబంధన, అర్చనలు, ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి సాయినాథుని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ సాయిబాబాకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి భక్తమండలి సభ్యులు ఎమ్మెల్యేని సత్కరించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, తదితరులు ఉన్నారు.

టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ


సదుం: రోగులకు పౌష్టికాహారం అందజేస్తున్న నేతలు

సదుం: మండలంలోని 26 మంది టీబీ రోగులకు సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి తన సొంత నిధులతో రూ.10 వేలు విలువ చేసే పౌష్టికాహారాన్ని గురువారం పంపిణీ చేశారు. అనంతరం సీహెచ్‌సీలో సమావేశం నిర్వహించారు. టీబీ రోగులు క్రమం తప్పకుండా మందులతో పాటు తగు పోషకాహారం తీసుకుంటే వ్యాధి నయం అవుతుందని వైద్యులు చెప్పారు. గతంలో రోగులు ఎక్స్‌రే కోసం బయట ప్రాంతాలకు వెళ్లాల్సివచ్చేదని, ప్రస్తుతం స్థానిక ఆస్పత్రిలోనే ఎక్స్‌రే సౌకర్యం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్ ఉషారాణి, రమాదేవి, డాక్టర్లు, నాయకులు హరిప్రసాద్‌రెడ్డి, పుట్రాజు, ఎల్లారెడ్డి, సురేంద్రరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు ఉదయభాస్కర్, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

బలిజలు రాజకీయంగా బలోపేతం కావాలి


ఆకుల గజేంద్రను సన్మానిస్తున్న బాస్ నాయకులు

పలమనేరు: బలిజలు రాజకీయంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని వీటీఎస్ చౌల్ట్రీలో బలిజ సేవాసమితి(బాస్) 12వ వార్షికోత్సవం ఆ సంఘం గౌరవాధ్యక్ష,అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, బాబు, కిరణ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లకిలు మోయడమే కాకుండా పల్లకి ఎక్కాల్సిన అవసరం బలిజలకుందన్నారు. ఇందుకోసం ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఆ సంఘం నేతలు మాట్లాడుతూ వచ్చేనెల 16న పలమనేరులో శ్రీకృష్ణదేవరాయల జయంతి, విగ్రహావిష్కరణ కార్యక్రమాలను చేపట్టనున్నట్టు తెలిపారు. అనంతరం విగ్రహ దాత ఆకుల గజేంద్రను కులసంఘం నేతలు సన్మానించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మనోహర్, మాజీ మేయర్ హేమలత, సంఘం నాయకులు కండల నరేష్, సుబ్బానాగయ్య, దైవప్రసాద్, జనార్దన్, చంద్ర పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సరస్వతి హోమం


సరస్వతి హోమం చేస్తున్న అర్చకులు

పలమనేరు: పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వర స్వా మి ఆలయ ఆవరణలోని సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకల సందర్భంగా గురువారం సరస్వతి హోమం నిర్వహించారు. అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు విదార్థులు హాజరై, అమ్మవారికి పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు, పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.

చదువుకు పేదరికం అడ్డు కాదు


విద్యార్థినులతో కలసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎంపీడీఓ

పెద్దపంజాణి: చదువుకోవడానికి, ఉన్నత కొలువులు సాధించడానికి పేదరికం అడ్డురాదని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. గురువారం రాయలపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థినులకు పోటీ పరీక్షలకు సంబంధించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషితో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరవచ్చన్నారు. అనంతరం వారితో కలసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ ఆంజమ్మ, సర్పంచ్ అరుణ, పీఎస్ మహేష్, హాస్టల్ వార్డన్ అరణాబాయ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్‌కు ఉత్తమ అవార్డు


ఎస్‌ఈ కృష్ణారెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న రాజశేఖర్

చౌడేపల్లె: పుంగనూరు డివిజనల్ ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్‌కు ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. తిరుపతి జిల్లా కేంద్రంలోని ఎస్‌ఈ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎస్‌ఈ ఎం.కృష్ణారెడ్డి నుంచి రాజశేఖర్ అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారు.

సంక్షేమ పథకాల అమలు ఘనత సీఎం జగన్‌దే


యల్లంపల్లెలో వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

–మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పులిచెర్ల(కల్లూరు): అర్హులైన ప్రతి కుటుంబానికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పల్లెబాటలో భాగంగా గురువారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికమే కొలమానంగా తీసుకుని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూర్చుతున్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ, ఆర్బీకే, హెల్త్ క్లినిక్‌లు ప్రవేశపెట్టి గ్రామాల్లో ప్రజలకు వాటిని అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. దేశంలో ఏముఖ్యమంత్రి కూడా ఈ స్థాయిలో హామీలు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా సీఎం జగన్ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అనేక చోట్ల టీడీపీ నాయకుల కుటుంబాలకు సైతం లబ్ధి చేకూరిందని, 98.44 శాతానికి పైగా హామీలు అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఇంతకంటే గొప్ప విజయాన్ని అందించాలన్నారు. పులిచెర్ల మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీటి సౌకర్యం కల్పించామని చెప్పారు. ఆవుల పల్లె ప్రాజెక్టు పూర్తయితే పులిచెర్ల మండలానికి తాగు, సాగునీటికి సమస్య ఉండదన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు జింకాచలపతి, పెద్దిరెడ్డి, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారాం, రెడ్డీశ్వరరెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, ఎన్ఎస్ రెడ్డి ప్రకాష్, పోకల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మతుకువారిపల్లెలో నూతనంగా నిర్మించిన వినాయక, అభయాంజనేయస్వామి ఆలయాల్లో జరిగిన వేడుకల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు చంద్రశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తీర్థనాథరెడ్డి, సురేంద్రనాథరెడ్డి, హరినాథ్ ఉన్నారు.

సచివాలయాల మండల కన్వీనర్‌గా చెంగారెడ్డి


చెంగారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

పుంగనూరు: సచివాలయాల మండల కన్వీనర్‌గా కొత్తపల్లె చెంగారెడ్డిని నియమించారు. గురువారం మంత్రి పెద్దిరెడ్డి పీఏ చంద్రహాస్ ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి కలసి సచివాలయాల మండల కన్వీనర్‌గా నియమితులైన చెంగారెడ్డిని గజమాలతో సన్మానించారు. చెంగారెడ్డి మాట్లాడుతూ సచివాలయాల మండల కన్వీనర్‌గా నియమించినందుకు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకు లు జయరామిరెడ్డి, అమరనాథరెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, రామచంద్రారెడ్డి, రమణ, శివకుమార్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అంగన్‌వాడీ కార్యకర్తగా అలివేలు


కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న అలివేలు

రొంపిచెర్ల: ఉత్తమ అంగన్‌వాడీ కార్యకర్తగా రొంపిచెర్ల–1 కేంద్రం కార్యకర్త అలివేలు ఎంపిక అయ్యారు. గణ తంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విధినిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అలివేలు మాట్లాడుతూ తనని అవార్డుకు ఎంపిక చేసిన ఐసీడీఎస్ పీడీ నాగశైలజ, సీడీపీఓ రాజమ్మకు రుణ పడి ఉంటానని తెలిపారు.